


# నవభూమి
## జిల్లా అనుబంధం
11 డిసెంబర్,2024 బుధవారం | పేజీలు:7
www.epaper.navabhoomi.in


### పేదల భూములకు ముఖ్యమంత్రి

# చంద్రబాబు భరోసా

- వైసిపి ప్రభుత్వ హయంలో జరిగిన భూ మాఫియాతోనే భూ తగాదాలు
- ఇక భూమి ఎవరు ఆక్రమించినా జైలుకే
- త్వరలో అలాంటి వారిపై చర్యలకు కూటమి ప్రభుత్వం చట్టం
- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**అనంతపురం డిసెంబర్ 10 నవభూమి** పేదల భూములు ఆక్రమిస్తే వారు జైలుకు వెళ్ళడం తప్పదని అలాంటి వారిపై కూటమి ప్రభుత్వం త్వరలో చట్టం తీసుకొస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు సచివాలయం కారణంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పేదల భూములకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్ద కొడుకు రక్షణగా నిలుస్తారని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన భూమాఫియా తోనే రాష్ట్రంలో ప్రస్తుతం భూతగాదాలు నడుస్తున్నాయని అన్నారు. వైసీపీ పాలనలో పేదల భూములను అక్రమంగా దౌర్జన్యంగా లాక్కొని మాఫియా విచ్చలవిడిగా సాగించడం వల్లనే వైసిపి పార్టీ టీడీపీ కూటమి పార్టీ చేతిలో ఓడిపోవడానికి ప్రధాన కారణమన్నారు అంతే కాకుండా జగన్ ముఖ్యమంత్రిగా ప్రజల ఆస్తులపై బ్యాంకు రుణాలు కాజేసేందుకే ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకొచ్చారని గుర్తు చేశారు. అప్పట్లో ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడు ఈ విషయంపై పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. అయితే టిడిపి అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేస్తామని చెప్పిన మాట మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు రెండవ సంతకం చేసి నిరూపించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో పేదల భూములను ఎవరు ఆక్రమించిన వారిపై క్రిమినల్ యాక్ట్ ప్రకారం జైలుకు పంపిస్తామని తెలిపారు. త్వరలో అలాంటి చట్టాన్ని కూటమి ప్రభుత్వం తీసుకొస్తోందని వెల్లడించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో అప్పటి వైసిపి పెద్దల ఫోటోలు ముద్రించి ప్రచారం చేసుకున్నారని తెలిపారు. జగన్ హయంలో రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చారని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి లేదు. రాజధాని లేదు.మూడు రహదారులు అని చెప్పి ఒక్క రాజదానికే దిక్కు లేకుండా పోయిందని అన్నారు. వైసిపి ప్రభుత్వ నిర్వహకం వల్ల భూ సమస్యలు తలెత్తయని అలాంటి తగాదాలు లేకుండా చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎలాంటి భూ సమస్యలు లేకుండా చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. అదేవిధంగా కొత్తచెరువులో ప్రధాన సమస్య స్మశాన వాటిక ఏర్పాటుకు పరిష్కారం చూపుతామని అన్నారు బీసీ కాలనీలో 33 కెవి విద్యుత్ లైన్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని తొలగించాలని గ్రామస్తులు కోరారు తప్పకుండా సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.రెవెన్యూ సదస్సులకు హాజరు కాని అధికారులకు మెమో ఇవ్వండి ఎమ్మెల్యే ఆగ్రహం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఓ రెవెన్యూ సదస్సులు ప్రభుత్వం నిర్వహిస్తుంటే అధికారులు హాజరు కాకపోవడం పై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని పనులు వదులుకొని మంచి కార్యక్రమాలకు పేదల కోసం తాను వస్తే అధికారులు రాకపోవడం పై మండిపడ్డారు. ఇంత నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అలాంటి వారికి మేము జారీ చేయాలని మండల తాహసిల్దార్ ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల కోసం ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో కార్యక్రమాలు చేస్తుంటే అధికారులు మాత్రం చాలా నిర్లక్ష్యంగా ఉన్నారని భవిష్యత్తులో ఇలాంటి పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు అధికారులు హాజరు కాకపోతే ప్రజలకు ఏమి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. ఇకపై ప్రభుత్వ కార్యక్రమాలకు తాను హాజరైనప్పుడు అధికారుల హాజరు కాకపోతే అలాంటి వారిపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే హెచ్చరించారు.



### సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై

# మండల స్థాయి శిక్షణ




**బాపట్ల -నవభూమి :** సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం గ్రామ సర్పంచ్‌లకు,పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ 4 సచివాలయ సిబ్బందికి ఇన్చార్జి ఎంపీడీఓ పి.డి.యస్ శరత్‌బాబు స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలోని సమావేశం ఏర్పాటు చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం,రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ నిధులతో,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శిక్షణా సంస్థ అధ్వర్యంలో 10వ తేది నుంచి 19వ తేది వరకు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ అను అంశంపై మండల స్థాయిలో నిర్వహిస్తున్న శిక్షణ లలో భాగంగా బాపట్ల మండలంలోని వివిధ మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ ఆవశ్యకత గురించి మాట్లాడుతూ పేదరికం లేని మెరుగైన జీవనోపాది కలిగిన ఆరోగ్యవంతమైన గ్రామాలుగా ఉండాలన్నారు.సమృద్ధిగా మంచి నీరు,పచ్చదనం పరిశుభ్రత స్వయం సమృద్ధిగా మౌలిక సదుపాయాలు కలిగి ఉండాలన్నారు.సామాజిక న్యాయము,సుపరిపాలన కలిగిన మహిళా స్నేహపూర్వక వాతావరణం కలిగి ఉండాలన్నారు.రిసోర్స్ పర్సన్స్‌గా జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన మండల స్థాయి అధికారుల చే అవగాహన కల్పించే దిశగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.తద్వారా భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్ధకంగా ఉన్న పరిస్థితులలో మండలంలోని ప్రతి గ్రామము ప్రస్తుత ప్రజల అవసరతలు తీర్చడంతో పాటు భవిష్యత్ తరాల వారికి వనరులను మిగులుస్తూ వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడంతో పాటు సుస్థిరత సాధించే దిశగా గ్రామాలు అభివృద్ధి చెందడానికి తత్ఫలితంగా సంవత్సరం నాటికి ఐక్య రాజ్య సమితి భారత ప్రభుత్వము నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధనకు ఈ శిక్షణలు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిన్నపోతుల హరిబాబు విస్తరణ శిక్షణా కేంద్రం,బాపట్ల నుంచి విచ్చేసిన జిల్లా లింక్ ఆఫీసర్ జి.కెజియ,వెలుగు ఏపిఎం డి.సురేష్ బాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుక



# టిడిపి కూటమి ప్రభుత్వం రైతులకు ఇబ్బంది లేకుండా వరి ధాన్యం డబ్బులు రైతుల ఖాతాకు జమ



**దెందులూరు డిసెంబర్ 10 నవభూమి** గత వైసిపి ప్రభుత్వం సమయంలో వరి రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని సరిగా గోని సంచులు సరైన సమయంలో ఇవ్వక పోవడంతోపాటు సక్రమంగా వరి ధాన్యం డబ్బులు రైతులకు నెలల కొద్ది ఇవ్వకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని తెలుగుదేశం కూటమి ప్రభుత్వ అధికారం లోకి రాగానే వరి ధాన్యం నగదును రైతులకు 24 గంటలు లోపు గాని వారి బ్యాంకు ఖాతాలోకి నేరుగా నగదు అందిస్తున్న ఘనత తమ టిడిపి జనసేన భాజపా కూటమి ప్రభుత్వాన్ని దేనని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు అన్నారు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పండిన పంట తమకు నచ్చిన చోటకు వెళ్లి అమ్ముకోవటానికి, సంచులు ఇచ్చారని నాకు నచ్చిన మిల్లులో అమ్ముకునే అవకాశం ఇచ్చారని అమ్మిన 24 గంటల్లోనే డబ్బులు వచ్చాయని కూటమి ప్రభుత్వానికి, చంద్రబాబు కు కృతజ్ఞతలు చెబుతున్నారని తమ టిడిపి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు చాలా సంతృప్తినిస్తున్నాయని మిల్లుబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో గోపన్నపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు. టిడిపి నాయకులు మాజీ ఉప సర్పంచ్ మారగాని సత్యనారాయణ. టిడిపి నాయకులు ఏనుగు కేబుల్ శీను. బజారు గణేషు. మారుమూడి రాము. తెలుగు యువత నాయకుడు బొర్రా చందు. గ్రామ మాజీ సర్పంచ్ జనసేన నాయకుడు కొండేటి హనుమంతు. తదితరులు ఉన్నారు

# ఘనంగా సిటీ కేబుల్ విన్ రాజు జన్మదిన వేడుకలు

### జర్నలిస్ట్ సంఘం నాయకుల ఆధ్వర్యంలోరాజు జన్మదిన వేడుకలు



**దెందులూరు డిసెంబర్ 10 నవభూమి** నీతి నిజాయితీలతో బాధ్యతగా అందరి మనల్ని పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ సిటీ కేబుల్ విన్ (గోపీనాథ్) రాజుగా పేరుపొందిన రాజు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఎవరు పేరు చెబితే ఏలూరు మీడియా మిత్రులు మావాడు అని కాలర్ ఎగురవేస్తారో ఎవరు పేరు చెబితే ఏలూరులో అధికారులు శభాష్ అంటారో ఎవరు పేరు చెబితే ఏలూరులో రాజకీయ నాయకులు వాహ్ వా,, వాహ్ వా,, అంటారో... వారే మా మంచి మనస్సు ఉన్న విన్ రాజన్న అని ఏపీడబ్ల్యూజే జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర నాయకులు. ఎంటివీ అధినేత మాణిక్యాలరావు. ఆంధ్రజ్యోతి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా భ్యూరో మరియు పూర్వ ఉమ్మడి జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు జివిఎస్ రాజు. పూర్వ జిల్లా అధ్యక్షులు రఘు. ప్రస్తుత ఎలక్ట్రానిక్ మీడియా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంజయ్ కుమార్ . ప్రస్తుత ఏపీడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు కిషోర్ లు అన్నారు. ఈ సందర్భంగా ఏలూరులోని పలు సంఘాల మీడియా మిత్రులు జర్నలిస్టులు ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు(గోపీనాథ్) రాజు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా దెందులూరు నియోజకవర్గం తో పాటు పలు నియోజవర్గ రిపోర్టర్లు ఏలూరుకు చెందిన జర్నలిస్టులు పలువురు మీడియా మిత్రులు రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు



### పెదపాడులో ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ

# దివ్యాంగుల దినోత్సవ వేడుక

- దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి
- పెదపాడు మండలంలో దివ్యాంగుల ఆత్మీయ సమావేశం
- దివ్యాంగుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌దృష్టికి తీసుకెళ్లి
- వాటిలో సాధ్యమైనన్ని సమస్యలను పరిష్కరించేలా చూస్తామని కూటమి నాయకులు వెల్లడి
- కూటమి నాయకులకు సమస్యలు వివరించిన పెదపాడు మండల దివ్యాంగులు







**దెందులూరు. డిసెంబర్ 10 నవభూమి** దివ్యాంగుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి, స్థానిక ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి వాటిలో సాధ్యమైనన్ని సమస్యలను పరిష్కరించేలా చూస్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చారు. దెందులూరు నియోజకవర్గం,పెదపాడులో సొసైటీ ఆవరణలో పెదపాడు దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సంఘ గౌరవ అధ్యక్షులు మత్తే బాబి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.విశిష్ట అతిథులుగా దెందులూరు జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు,తెలుగుదేశం పెదపాడు మండల అధ్యక్షులు గుత్తా అనిల్, తూర్పు కాపు డైరెక్టర్ లావేటి శ్రీను,చింతలపూడి జనసేన నాయకులు తూము విజయ్ కుమార్,వి.హెచ్.పిఎస్ ఏలూరు జిల్లా అధ్యక్షులు మామిడిపల్లి నాగభూషణం మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తశుద్ధితో ఉన్నారని వివరించారు.సీఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ ఎన్నికల్లో చెప్పిన విధంగానే రూ.3వేలు ఉన్న దివ్యాంగుల పింఛన్ రూ.6వేలుకు పెంచారని,త్వరలో దివ్యాంగులకు పక్క ఇల్లు నిర్మించేందుకు,పెదపాడు మండలంలో దివ్యాంగులకు ఒక కార్యాలయం ఏర్పాటుకు రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించడం,ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు నష్ట పరిహారం అందజేయడం వంటి అంశాలను స్థానిక ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. దివ్యాంగుల సంఘ సభ్యులు మాటాడుతూ దివ్యాంగుల పింఛన్లు రూ.6వేలకు పెంచినందుకు సీఎం చంద్రబాబుకు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నియోజకవర్గంలోని దివ్యాంగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చేయడమే కాకుండా వ్యక్తిగతంగా వారి జీవనోపాధికి సహాయం అందేలా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన మహిళా నాయకులు కొఠారు లక్ష్మి,సంఘ నాయకులు బడుగు నాని,షేక్ ఇస్మాయిల్,నక్క రాము,బాల,సునీత,రంగా జేమ్స్,చంటి, తదితరులు పాల్గొన్నారు.

# "స్మార్ట్ స్ట్రీట్ బజార్"ల ఏర్పాటుకు ప్రణాళికలు

### నెల్లూరు కమిషనర్ సూర్యతేజ

**నెల్లూరు,డిసెంబర్ 9,(నవభూమి)::** వీధి వ్యాపారుల సంక్షేమానికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్ధేశాల మేరకు నగరంలో ప్రయోగాత్మకంగా "స్మార్ట్ స్ట్రీట్ బజార్" ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ తెలియజేశారు. టౌన్ వెండింగ్ కమిటీ చైర్మన్ అధ్యక్షునిగా కమిషనర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని వీధి వ్యాపారులకు మెరుగైన జీవనోపాధి వసతులు కల్పించేందుకు పట్టణ పురపాలక శాఖా మంత్రి డాక్టర్ నారాయణ ఆలోచనల మేరకు స్థానిక సత్యనారాయణ పురం మైపాడు రోడ్డు జాఫర్ సాహెబ్ కాలువ ప్రాంతంలో 200 దుకాణాలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.మూవబుల్ కంటైనర్ లలో ఒక కంటైనర్ లో 4షాపుల నిర్మాణం, సోలార్ విద్యుత్ కనక్షన్లు, ప్రాంగణంలో ఆహ్లాదకరమైన పచ్చదనం, పార్కింగ్ సౌకర్యం, కంటైనర్లపై కూర్చుని ఆహార పదార్థాలు తినే హెూటల్ లాంటి సౌకర్యం, ఉచిత వైఫై సౌకర్యం, సెల్ఫీ పాయింట్ నిర్మాణం, త్రాగునీరు,మరుగుదొడ్లు, అందమైన వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తేనున్నామని వివరించారు.కంటైనర్ లో ఒక దుకాణం పొందేందుకు మెప్మా విభాగం ద్వారా 2 లక్షల రూపాయలను రుణం అందించనున్నామని తెలిపారు. పబ్లిక్ నోటిఫికేషన్ ద్వారా ఔత్సాహిక వ్యాపారస్తులు దరఖాస్తులు చేసుకోవచ్చని, పూర్తి వివరాలను త్వరలో తెలియజేస్తామని కమిషనర్ తెలిపారు. వీధి వ్యాపారుల ఆర్థిక అభివృద్ధి, భద్రతల కోసం రూపొందించిన టౌన్ వెండింగ్ కమిటీ ద్వారా అవసరమైన అన్ని చర్యలను వేగవంతంగా పూర్తి చేసి ప్రాజెక్టును త్వరగా అందుబాటులోకి తేవాలని కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ నందన్,మెప్మా పిడి రాధమ్మ, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఈ రామ్ మోహన్ రావు,టిపిఆర్.ఓ బాలకృష్ణ,ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు,ట్రాఫిక్ పోలీసు విభాగం అధికారులు, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను కలిసిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ట్రస్ట్ చైర్మన్ మౌలానా మొహమ్మద్ వసివుల్లా సాహెబ్

### డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోండి సార్

### శాసనసభ్యులను కోరిన ట్రస్ట్ చైర్మన్ వసివుల్లా



**దెందులూరు డిసెంబర్ 10 నవభూమి** పేద ముస్లిం విద్యార్థుల విద్యాభివృద్ధికి జిల్లాలోని వసతి ఏర్పాట్లు లతో నూతన టెక్నాలజీతో నాణ్యమైన 8 రకాల భాషలతో విద్యాభివృద్ధికి చర్యలు తీసుకుని సేవా భావంతో పాఠశాలను నడిపిస్తున్నామని దెందులూరు మండలం జోగన్నపాలెం ఆరో మైలు సమీపంలోని మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చారిటబుల్ స్కూల్ ఫౌండర్ వ్యవస్థాపక అధ్యక్షులు మౌలానా మొహమ్మద్ వసవుల్లా సాహెబ్ దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు తెలిపారు. మంగళవారం దెందులూరు నియోజకవర్గం లోని దుగ్గిరాల చింతమనేని ప్రభాకర్ కార్యాలయంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వసివుల్లా చింతమనేని ప్రభాకర్కు బొక్కేను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. పాఠశాల అభివృద్ధికి మరింత సహాయ సహకారాలు అందించాలని శాసనసభ్యులను వసివుల్లా కోరారు. పాఠశాల వద్ద డ్రైనేజీ సమస్య ఎన్నో సంవత్సరాలుగా ఉందని డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని దెందులూరు శాసనసభ్యులను చింతమనేని ప్రభాకర్ ను వసివుల్లా కోరారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని శాసనసభ్యులు తెలిపారని వసివుల్లా అన్నారు

# మానవ హక్కులపై అవగాహన పెంచుకోవాలి

### జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం డిసెంబర్ 10 నవభూమి** ప్రజా మానవ హక్కుల కమిటీ వారి ఆధ్వర్యంలో నగరంలోని లలితా కళా పరిషత్ నందు నిర్వహించిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మనిషికి జీవించే హక్కు, మాట్లాడే హక్కు, ప్రశ్నించే హక్కు ఇలా ఎన్నో రకాల హక్కులు ఉన్నాయి, కానీ వీటన్నింటిని కాపాడుకోడానికి మానవ హక్కుల ఆవశ్యకత ఎంతో అవసరమని, 2024 వ సంవత్సరం "అవర్ రైట్స్, అవర్ ఫ్యూచర్, రైట్ నౌ" అనే గొప్ప థీమ్ తో మనం ఈ మానవ హక్కువ దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషకరమని, మానవ హక్కులపై గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు, విద్యార్థుల నుండి సీనియర్ సిటిజన్స్ వరకు అందరు అవగాహన పెంచుకుని, మానవ హక్కులను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని ప్రతిభ చాటిన ఉత్తమ క్రీడాకారులకు మెమొంటోలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా మానవ హక్కుల కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు జె.నాగేంద్ర జాతీయ మహిళా అధ్యక్షులు లావణ్య పాలగడి , కర్ణాటక రాష్ట్ర ప్రజా మానవ హక్కుల కమిటీ అధ్యక్షులు వెంకట చలమయ్య , ప్రజా మానవ హక్కుల కమిటీ సౌత్ ఇండియా గౌరవ అడ్వైసర్ శ్రీధర్ ,, అనంతపురము జిల్లా మైనారిటీ జిల్లా ప్రెసిడెంట్ షేక్ నిజాం ఇతర కార్యవర్గం ఇతర పుర ప్రముఖులు పాల్గొన్నారు.



# భూ సమస్యలు లేని ఆంధ్రప్రదేశ్‌గా మారుద్దాం

◆ మనిషికి ఆస్తి జీవనాధారం ◆ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**అనంతపురం డిసెంబర్ 10 నవభూమి** భూ సమస్యలు లేని ఆంధ్రప్రదేశ్గా మారుద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టపర్తి మండలంలోని దిగువ చెర్లోపల్లి పంచాయతీలోని గంగిరెడ్డిపల్లి సచివాలయం వద్ద మంగళవారం ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆస్తి ప్రజల హక్కు అని అన్నారు. మనిషికి ఆస్తినే జీవనాదరమని అన్నారు. భూమిని ఎవరైనా ఆక్రమిస్తే వారిపై పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపిస్తామని తెలిపారు. జగన్ గతంలో రాష్ట్రంలో భూ అలజడి సృష్టించి గ్రామాల్లో కక్ష్యలు కార్పన్యాలు నెలకొల్పేలా చేశారన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేసిందని అన్నారు.మళ్ళీ జగన్ అధికారంలోకి వచ్చి ఉంటే ప్రజల ఆస్తికి రక్షణ ఉండేది కాదన్నారు.మన ఆస్తులు జగన్ చేతిలో ఉండేవని పేర్కొన్నారు.పుట్టపర్తి నియోజకవర్గంలోని గ్రామాల్లో 20 కోట్లతో సీసీ రోడ్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో 195 చెరువులు నింపడమే ఎమ్మెల్యే ఆశయం అన్నారు. అంతే కాకుండా ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకోవడంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని అభినందించారని గుర్తు చేశారు .అదేవిధంగా సత్య సాయి బాబా 100వ బర్తడే వేడుకలను ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని మాజీమంత్రి వెల్లడించారు. త్వరలో రేషన్ కార్డులు నూతన పింఛన్లు ఇంటి పట్టాలు కొత్త ఇండ్లు మంజూరు చేస్తానని పేర్కొన్నారు .ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయ్ కుమార్, మాజీ ఎంపిపి శ్రీరామ్ రెడ్డి ,సర్పంచ్ కామాక్షమ్మ, మండల తాహసిల్దార్ అనుపమ వ్యవసాయ అధికారి బ్రహ్మం, ఫారెస్ట్ అధికారి రాహుల్, సర్వేయర్ లక్ష్మీబాయి , రాజేష్ ఇతర ప్రభుత్వ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ట్రైబల్ అఫైర్స్ కేంద్ర మంత్రి జువల్ ఓరంని కలిసిన

# అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంత పురం డిసెంబర్ 10 నవభూమి** ఆంధ్రప్రదేశ్ , అనంతపురం జిల్లాలో షెడ్యూల్ ట్రైబ్ ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులను గురించి, గిరిజన సంక్షేమ శాఖ లో అమలు కావలసిన కేంద్ర పథకాలను,కార్యక్రమాలను త్వరగా అమలు చేయాలని, వారి సంక్షేమానికి నిధులు ఇవ్వాలని , వాల్మీకులను ఎస్టీ జాబితా లో చేర్చే అంశం పై మంత్రి తో ఎం పి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడటం జరిగింది. వాల్మీకి ఎస్టీ జాబితా :ఆంధ్రప్రదేశ్‌లోని వాల్మీకి బోయ సామాజికవర్గానికి సంబంధించి చాలా కాలంగా నలుగుతున్న సమస్యను మీ దృష్టికి తీసుకువస్తున్నామని, కూటమి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా ప్రయత్నాలు చేసినప్పటికీ, షెడ్యూల్డ్ తెగల(ఎస్టీ) కేంద్ర జాబితాలో చేర్చడంలో జాప్యం జరుగుతోందని, దీనివల్ల వాల్మీకి బోయలు ఆర్థికంగా, విద్యాపరంగా, ఉద్యోగపరంగా నష్టపోతున్నారని త్వరితిగతిన కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకొనుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.దీనికి మంత్రి స్పందిస్తూ..కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విషయమై సానుకూలంగా ఉందని, త్వరలోనే న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.పతకం:ధర్తీ ఆబ జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ (%ణాూజీ+ఖాూ%) పథకాన్ని దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఇంప్లిమెంట్ చేయాలని,ఈ పథకం అమలు చేయడం ద్వారా వారి గ్రామాల్లో ఇన్ఫ్రాస్ట్రక్చర్, రోడ్డు కనెక్టివిటీ, టెలి కమ్యూనికేషన్, స్కూల్స్, అంగన్వాడి సెంటర్, హెల్త్ సెంటర్స్, నీటి వసతి అనేక సౌకర్యాలు అందుతాయని, తద్వారా గ్రామాల అభివృద్ధి చెంది, గిరిజన ప్రాంతాల అభివృద్ధి చెందుతాయని తెలియజేశారు.ఈ పథకం ఇండియాలో ఎస్ టి గ్రామాలు ఎంపిక చేశారని, ఆంధ్రప్రదేశ్లో 18 జిల్లాల్లో , 878 గ్రామాల్లో, 6.55 లక్షల ప్రజలకు ఉపయోగపడుతుందని వివరించారు.ఈ పథకానికి సంబంధిన ఫండ్ విడుదల చేయాలని,పెండింగ్ అప్రూవల్స్ వేగవంతం చేయాలని, రోడ్ మ్యాప్ తయారు చేయాలని, కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు మెరుగు పడుతుందని, పథకంపై అధికారులు దృష్టి పెట్టాలని, ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలు అభివృద్ధి చేయాలని, పై వాటి ద్వారానే గిరిజన ప్రాంతాలు అభివృద్ధి జరగడానికి సాధ్యమవుతుందని మంత్రికి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలియజేశారు.



# వైభవంగా అమ్మవార్లకుంభోత్సవాలు

**కౌతీళం, డిసెంబర్ 10, (నవభూమి న్యూస్):** కౌతాళం గ్రామం లోని జంగాల కాలనీలో మంగళవారం మరికంభా దేవీ, సుంకులమ్మ దేవి మరియు జంబులమ్మ దేవి కుంభోత్సవాల కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని మండల కన్వీనర్ శ్రీ దేశాయ్ ప్రహ్లాద్ ఆచారి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్ దినకర్, వైస్ ఎంపిపి బుజ్జీ స్వామి,మాజీ చైర్మన్ వడ్డే రామన్న, సమ్మద్, వార్డు మెంబర్ రామకృష్ణ, కోసిగి అయ్యప్ప, మసాల నాగరాజు , పెద్ద జంబయ్య, మరియు పార్టి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారం

### ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

### హాల్వి గ్రామంలో రెవెన్యూ సదస్సు

### సమస్యలను నిర్లక్ష్యం చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటాం





**కౌతాళం, డిసెంబర్ 10(నవభూమి న్యూస్ ):** రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని, సమస్యలున్న వారు అర్జీల రూపంలో అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని హాల్వి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుల గ్రామ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను గ్రామస్థాయిలో నిర్వహిస్తుందన్నారు. ఈ సదస్సుల ద్వారా సమస్యలని తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. రెవెన్యూ శాఖల అధికారులు అందరూ అందుబాటులో ఉంటారని చెప్పారు. సమస్యలను పరిస్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మంత్రాలయం సీనియర్ నాయకులు ఉలిగయ్య , తహశీల్దార్ మల్లికార్జున స్వామి, ఉప తహశీల్దార్ రజినీకాంత్ రెడ్డి, మండల సర్వేయర్ బసవరాజు, సర్పంచ్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా వైఎస్సార్సీపిపోస్టర్లు ఆవిష్కరణ

**అనంతపురం డిసెంబర్ 10 నవభూమి** రైతాంగం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 13వ తేదీన నిర్వహించనున్న "అన్నదాతకు అండగా వైఎస్ఆర్సిపి" ర్యాలీకి సంబంధించి పోస్టర్లు ను వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి, కళ్యాణదుర్గం, ఉరవకొండ, శింగనమల నియోజకవర్గాల వైసిపి సమన్వయకర్తలు తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, వీరాంజనేయులు, ఎమ్మెల్సీ మంగమ్మ, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం ,ఇతర ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఆవిష్కరించారు. ఈనెల 13న జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ రైతులతో ర్యాలీ నిర్వహించి అనంతరంకలెక్టర్ కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికివైఎస్ఆర్సిపి నాయకులు , కార్యకర్తలు , ప్రజాప్రతినిధులు, రైతులు, పెద్ద ఎత్తున తరలి రావాలని వైసీపీ నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తలారి రంగయ్య , విశ్వేశ్వర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, సింగనమల వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు మేయర్ వసీం లు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తయిందని ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చడం లేదని ముఖ్యంగా అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఖరీఫ్ సీజన్లో రైతులకు రైతు భరోసా పథకం కింద ఏడాదికి 20000 రూపాయలు పెట్టుబడి సాయం కింద కూటమి ప్రభుత్వం ఇస్తామని చెప్పి ఆ హామీని ఇప్పటివరకు నెరవేర్చడం లేదని విమర్శించారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలోని రైతులు వైసిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి వైసిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమానికి భారీగా మద్దతు తెలపాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు దాసరి వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి, వెన్నపూస రవీంద్రారెడ్డి, మీసాల గంగన్న, రిజ్వాన్, సోమశేఖర్ రెడ్డి, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### లోపాలు లేకుండా ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు

# చర్యలు తీసుకోవాలి



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం డిసెంబర్ 10 : నవభూమి** లోపాలు లేకుండా ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి భవనంలో ప్రచార ఆధారిత కార్యక్రమాలు ప్రచార విధానంలో నిరంతరం పర్యవేక్షణ, కంట్రోల్ రూమ్ ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు సంబంధించి 13 శాఖలకు ప్రత్యేకంగా వాట్సప్స్, పేపర్లలో, టీవీలలో, సోషల్ మీడియాలో ఎక్కడైనా ప్రతికూల వార్తలు లేదా ఫిర్యాదులు ఏవైనా వచ్చినా సంబంధిత శాఖల అధికారులు వెంటనే యాక్టివేట్ అయ్యి ఆ సమస్యనుపరిష్కరించాలన్నారు. పరిష్కరించిన అనంతరం కమాండ్ కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలన్నారు. ప్రభుత్వ అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలని, ఎక్సైజ్, ఇసుక, ధరలపై పర్యవేక్షణ, వరి కొనుగోలు, పెన్షన్ పంపిణీ, గుంతలు లేని రోడ్లు, అన్న క్యాంటీన్, దీపం, దేవాలయాల దర్శనం సంబంధించిన దాదాపు 13 శాఖలకు సంబంధించిన అధికారులు వాట్సప్స్, పేపర్లలో, టీవీలలో, సోషల్ మీడియాలో ఎక్కడైనా ప్రతికూల వార్తలు లేదా ఫిర్యాదులు వచ్చిన వెంటనే టీంలను ఏర్పాటు చేసి సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం ఆయా శాఖల అధికారుల ద్వారా కంట్రోల్ రూమ్ కి ఆ తర్వాత కలెక్టర్ కి నివేదిక అందించాలన్నారు. కంట్రోల్ రూమ్ లో ఆయా శాఖలలోని ఉద్యోగులను షిఫ్ట్ వారిగా విధులను కేటాయించే విధంగా చూడాలన్నారు. దీనిని పర్యవేక్షించడానికి ఒక అధికారిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ఐసి నందు గల కమాండ్ కంట్రోల్ రూమ్ నందు నియమించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిటిసి వీర్రాజు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిసిఓ అరుణ కుమారి, అనంతపురం మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఇతర శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# రైతులకు అండగా వైయస్సార్సీపి



వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున

**బాపట్ల – నవభూమి :** రైతులకు అండగా వైఎస్సార్సీపీ తరపున పోరాడతామని ప్రజలకు అన్నం పెట్టే రైతు దగాపడి నష్టపోయాడని, ఈ నెల 13వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతుల పక్షంగా నిరసన కార్యక్రమం చేపట్టి వినతి పత్రాలు అందజేయన్నునట్లు వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు,మాజీ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి అన్నదాతకు ఉండగా వైయస్సార్సీపి రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల కార్యాలయాలకు రైతులతో కలసి ర్యాలీగా వినతి పత్రాలు సమర్పిస్తామని నాగార్జున పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఆర్బికేలు ఏర్పాటు చేసి రైతులు పండిరచిన ధాన్యంకు గిట్టుబాటు ధర కల్పించింది ఒక వైఎస్ఆర్సిపి పార్టీ అని పేర్కొన్నారు. అన్నదాతకు అండగా వైయస్సార్సీపి నిరసన గళం వినిపిస్తుందని తెలిపారు. తక్షణమే రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ. 20 వేలు అందజేయాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు టిడిపి ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. ధాన్యానికి కనీస మద్దతు ధర ఇచ్చి దళారీ వ్యవస్థను తొలగించాలన్నారు. తడిసిన రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను తేమ లెక్కలతో ఇబ్బంది పెట్టడం మానుకోవాలన్నారు. ఉచిత పంటల భీమాను పునరుద్ధరించాలని రైతులపై అదనపు వారం మోపే చర్యలను తక్షణమే మానుకోవాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని సామాన్య ప్రజలను మోసం చేశారన్నారు. ఇప్పటికైనా మేల్కొని ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు,మండల పార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి,ఎంపీపీ హరిబాబు,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిన్నిబోయిన ప్రసాద్,గవిని కృష్ణమూర్తి,వడ్డేముక్కల డేవిడ్,కొక్కిలీగడ్డ చెంచయ్య,కటికల యెహోషువ తదితరు పాల్గొన్నారు.

## సభ్యత్వాల నమోదు కోసం కొనసాగుతున్న విరాళాలు

### 50వేల రూపాయలు అందించిన రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్

### అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు 50వేల రూపాయలు అందజేత

### సభ్యత్వాల నమోదులో ప్రతి ఒక్క నాయకుడి బాధ్యత ఉండాలన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం డిసెంబర్ 10 నవభూమి** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సభ్యత్వాల నమోదు కోసం విరాళాలు కొనసాగుతున్నాయి. తాజాగా రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్ 50 వేల రూపాయలు సభ్యత్వాల నమోదుకు అందిస్తున్నట్లు ప్రకటించారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు 50వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి.. పరమేశ్వర్ ని అభినందించారు. పార్టీ కోసం పనిచేస్తున్న పేద వర్గాలకు సభ్యత్వం ఉండాలన్న ఉద్దేశంతోనే తాను ఈ ఆర్థిక సాయం చేసినట్లు పరమేశ్వర్ తెలిపారు. సభ్యత్వాలు నమోదు అన్నది ప్రతి ఒక్కరిపై ఉన్న బాధ్యత అని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ప్రతి ఒక్క నాయకుడు తమ డివిజన్ పరిధిలో ఉన్న పేదవారిని సభ్యత్వాలు నమోదు చేయించుకునేలా చూడాలన్నారు. ఇంకా కొన్ని డివిజన్లలో సభ్యత్వాల నమోదు తక్కువగా ఉందని... ఆయా వార్డుల వారు రానున్న రెండు మూడు రోజుల్లో తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, సభ్యత్వ నమోదు కో ఆర్డినేటర్ విష్ణు, రజక సంఘం నాయకులు, టీడీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు మల్లికార్జున మృతి

### పలువురు నేతలు సంతాపం

**అనంతపురం, డిసెంబర్ 10నవభూమి** మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకుడు, సీనియర్ జర్నలిస్ట్ మల్లికార్జున (60) అనంతపురంలోని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ చనిపోయారు.. స్థానిక రెవిన్యూ కాలనీ సమీపంలోని షిర్డీ నగర్ లో స్వగృహం లో ఉన్న మల్లికార్జున మృతదేహానికి పలువురు నేతలు, జర్నలిస్టులు, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు, ఆప్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే వై .విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వై. మధుసూదన్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, మాజీ ఏఎస్ఎఫ్ జిల్లా నేతలు వి.కే రంగారెడ్డి, కె.వి రమణ, తిరుపతయ్య, లీలాధార ప్రసాద్ ,రవీంద్ర, వెంకటస్వామి, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్..భోగేశ్వర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు ఆజాద్, పీ.నాగరాజు, భూషణం, మహేష్, నగేష్, రవి, శివయ్య తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, జర్నలిస్టులు ప్రత్యేకంగా మల్లికార్జున తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.. మల్లికార్జున కు భార్య పద్మావతి, ఇద్దరు కుమారులు ఉన్నారు.. నేను ప్రభుత్వం ఇచ్చిన స్థలంలోనే చివరి రోజుల గలపాలని, అర్జెంటుగా షెడ్ అయిన నిర్మించాలని మల్లికార్జున కోరాడని మల్లికార్జున భార్యా పద్మావతి బాధతో కన్నీరు పెట్టుకుంటూ చెప్పింది.ఆ మేరకు అత్యవసరంగా షెడ్ లా ఇల్లు నిర్మిస్తే ఐదు నెలల కిందట ఇంటిలో చేరినట్లు ఆమె వివరించింది.. అనారోగ్యంతో ఇబ్బంది పడిన మల్లికార్జున కోసం ఎంతో కష్టపడ్డానని వెల్లడించింది..



## అనుబంధ కళాశాలల మహిళా కోకో పోటీలు

### ప్రభుత్వవ్యాయామకళాశాల గోపన్నపాలెంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమండ్రి అనుబంధ కళాశాలల మహిళా కోకో పోటీలు






**దెందులూరు డిసెంబర్ 10 నవభూమి** మండలంలోని గోపన్నపాలెం శ్రీ సీతా రామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో మహిళల విభాగంలో కోకో క్రీడా పోటీలనునిర్వహించడం జరుగుతుందని గోపన్న పాలెం శ్రీ ప్రభుత్వ వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల డాక్టర్ నతనియల్ తెలిపారు. ఈ పోటీలు ప్రారంభించుటకు ఉదయం 10 గంటలకు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ , మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణా ప్రసాద్ మిల్లు బాబు మరియు గోపన్నపాలెం అధికార పార్టీ ప్రతినిధులు ప్రారంభిస్తారని తెలిపారు. కావున పత్రిక మిత్రులందరూ తప్పనిసరిగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామని డాక్టర్ ఎస్ నతానియల్ ప్రిన్సిపల్ మీడియా సమావేశంలో వివరించారు

## గుంట లక్ష్మణ్‌ని ఘనంగా సన్మానించిన ఆంధ్రప్రదేశ్ ఏబిఆర్ఎస్ఎం రాష్ట్ర సాంకేతిక కార్యదర్శి

**తిరుపతి-నవభూమి:** ఇటీవల తిరుపతి పర్యటనకు విచ్చేసిన అఖిల భారతీయ రాష్ట్రీయ షైక్షిక్ మహాసంఘ్, న్యూఢిల్లీ ఆల్ ఇండియా జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీ గుంట లక్ష్మణ్‌ని ఘనంగా సన్మానించిన ఆంధ్రప్రదేశ్ శాఖ టెక్నికల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి డాక్టర్. ఎన్. బాలసుబ్రమణ్యం. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం జువాలజీ డిపార్ట్మెంట్ ఫ్యాకల్టీ డాక్టర్. వెంకటసుబ్బయ్య కూడా పాల్గొనడం జరిగింది.



## కొవ్వలిలో మినీ గోకులం షెడ్లను పరిశీలించిన ఎంపీడీవో శ్రీదేవి ఏపీఓ దశరథ రామ్‌జీ

### రూ 30 కోట్లకు జాతీయ ఉపాధి హామీ పనుల్లో సోషల్ ఆడిట్





**దెందులూరు డిసెంబర్ 10 నవభూమి** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా దెందులూరు మండలంలోని 17 గ్రామాల్లో రూ 30 కోట్ల రూపాయల పనులను చేయడం జరిగిందని దెందులూరు ఎంపీడీవో శ్రీదేవి జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీవో దశరథ రామ్ జీ అన్నారు. మంగళవారం దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలోని మినీ గోకులం షెడ్లను దెందులూరు ఎంపీడీవో శ్రీదేవి ఉపాధి ఏపీఓ దశరథ రామ్ జీ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దెందులూరు మండలంలో మెటీరియల్ పనులకు గాను 8 కోట్లు .కూలీలకు 22 కోట్లు దెందులూరు మండలం మొత్తం మీద 30 కోట్ల రూపాయల జాతీయ ఉపాధి పథకం పనులు జరిగాయని వాటికి సంబంధించి త్వరలో సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం పోతునూరు గ్రామంలోనూ ఉపాధి పనులు నిర్వహించిన చెరువులను పరిశీలించారు.

## బీద మస్తాన్ రావుకు అభినందనలు తెలిపిన చేజర్ల



**నెల్లూరు,డిసెంబర్ 10,(నవభూమి)::**తెలుగుదేశం పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా బీద మస్తాన్ రావు అసెంబ్లీలో నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా బీద మస్తాన్ రావును మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి కలిసి అభినందనలు తెలియజేశారు.

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమతంగా ఉండాలి

## నగర మేయర్ స్రవంతిజయవర్ధన్




**నెల్లూరు,డిసెంబర్ 9,(నవభూమి)::** నెల్లూరు నగరంలోని 13వ డివిజన్ దగ్గర గ్యాస్ గోడౌన్,గౌడ్ హాస్టల్ సెంటర్ ప్రాంతాలలో మేయర్ స్రవంతిజయవర్ధన్,స్థానిక కార్పొరేటర్ నాగార్జునతో కలిసి పారిశుధ్య పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ 13వ డివిజన్ లో పారిశుధ్య మరియు అభివృద్ధి పనులను పరిశీలించేందుకు రావడం జరిగిందని, వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ,డివిజన్లలో కూడా ఎక్కడా పారిశుద్యం లోపం లేకుండా నిర్వహించాలి అని అన్నారు. వర్షాకాలంలో మురికినీరు నిల్వ లేకుండా చూసుకోవడం తో పాటు అవసరం అయినా ప్రాంతాల్లలో ఆయిల్ బాల్స్,వర్కర్స్ వెళ్లలేని ప్రదేశాలలో డ్రోన్స్ తో కూడా పిచికారీ చేసేవిధంగ పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నామన్నారు.గతం లో వచ్చిన వర్షానికి రోడ్ కుంగిపోయిందని స్థానికులు అడగడం జరిగింది.వెంటనే ఆ రోడ్డు పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది అన్నారు.కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున మాట్లాడుతూ స్థానికంగా రెండు పార్కులలో వాకింగ్ ట్రాక్,గ్రీనరి పనులు అసంపూర్తిగా ఉన్నాయి.వాటిని మేయర్ దృష్టిలో పెట్టడం జరిగింది, మేయర్ ఆ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు శేషయ్య,శంకర్ రెడ్డి,ఊటుకూరు చైతన్య,నిలిమ్ కుమార్,కృష్ణ, ప్రతాప్,మనోజ్,తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై చెత్త వేస్తే.. కఠిన చర్యలు తప్పవు

## ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య

## రోడ్లపై చెత్త వేసినా వ్యాపారస్తులకు జరిమాన విధించిన డాక్టర్ చైతన్య

**నెల్లూరు,డిసెంబర్ 10,(నవభూమి)::**నెల్లూరు నగరంలోని వివిధ ప్రాంతాలలో రోడ్లపై వ్యర్థాలను వేస్తూ అపరిశుభ్రం చేస్తున్న వ్యాపారులను గుర్తించి జరిమానాలు విధిస్తున్నామని నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య తెలియజేశారు.పారిశుధ్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక అపోలో హాస్పిటల్ జంక్షన్, ముత్తుకూరు రోడ్డు ప్రాంతాల్లో మంగళవారం పర్యటించారు.ఈ సందర్భంగా ముత్తుకూరు రోడ్డులో వివిధ కూరగాయల దుకాణాల వద్ద టమాటాలు,ఇతర పాడైపోయిన వ్యర్థాలను రోడ్లపై వేసి ఉండటాన్ని గమనించిన డాక్టర్ వ్యాపారులకు జరిమానా విధించారు.బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులను డాక్టర్ హెచ్చరించారు.స్థానిక సచివాలయ కార్యదర్శులతో మాట్లాడి వారి పరిధిలోని పారిశుధ్ధ్య నిర్వహణ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.17/3 సచివాలయ పరిధిలోని పారిశుద్ధ కార్మికుల మస్టర్ అటెండెన్స్ ను ఆరోగ్యశాఖ అధికారి తనిఖీ చేశారు.






# తూఫాన్ కారణంగా వరి కోతలు వాయిదా వేసుకోవాలి.వ్యవసాయ అధికారి వాసుదేవరావు



**మాడుగుల డిసెంబర్ 10 నవభూమి** మండలంలో గొటివాడ అగ్రహారం వీర నారాయణం గ్రామాల్లో వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు ఆధ్వర్యం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం లో భాగంగా వరి పంట పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళా ఖాతం లో ఏర్పడిన అల్పపీడనం నేపథ్యం లో వాతావరణ కేంద్రం హెచ్చరికల ప్రకారం ఈ నెల 11 నుంచి మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని , రైతులు ఈ మూడు రోజుల పాటు వరి పంట కోతలను వాయిదా వేసుకోవాలి అని సూచించారు.ముందుగా కోసిన వరి పంటలను కుప్పగా వేసుకోవాలని ఆయన తెలిపారు. కావున రైతులు ఈ మూడు రోజుల పాటు వరి పంట కోతలను వాయిదా వేసుకోవాలి తెలిపారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొగిలేరులో రెవెన్యూ సదస్సు నిర్వహించిన ఆర్డీఓ భవాని




**పెద్దపంజాణి నవభూమి డిసెంబర్ 10** పెద్దపంజాణి మండలం లో కోగిలేరు పంచాయతీ నందు రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల సత్వర పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అని ఆర్డీవో భవాని అన్నారు. ఆర్డీవో భవాని మాట్లాడుతూ డిసెంబర్ 6 నుంచి 8 జనవరి 2025 వరకూ వీటిని నిర్వహిస్తామని అన్నారు.ఈ మేరకు మండలంలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కోగిలేరులో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సు ఆర్డీఓ భవాని పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ తగాదాలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వివిధ అర్జీల పరిష్కారాన్ని కూడా రోజువారీగా పరిశీలన చేయాలని సూచనలు జారీ చేసి,పరిష్కార చర్యలు తీసుకున్నట్లు బాధితులకు తెలుగులోనే రసీదు, ఇవ్వాలని తెలిపింది.ఈ కార్యక్రమంలో రైతుల నుంచి 107 అర్జీలు వచ్చాయని,అందులో రైతులు సాగు చేసుకుంటున్న భూ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయలేదని,అలాగే ముటేషన్లు, అన్నదమ్ముల భాగ పరిష్కారాలు వంటి సమస్యలను,రైతులు రెవెన్యూ సదస్సులో అర్జీలు అందాయని వీటన్నిటిని పరిష్కరిస్తామని తహసిల్దార్ ప్రసన్నకుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసన్నకుమార్, సర్పంచ్ రమేష్ బాబు,మాజీ ఎంపీపీ మురళి,మాజీ వీఆర్వో చెంగారెడ్డి,నాయకులు శివన్న రైతులు పాల్గొననున్నారు.

# డీజీపి,ఆర్టీసీ ఎండీని మర్యాదపూర్వకంగా కలిసిన సన్నపురెడ్డి సురేష్ రెడ్డి

**నెల్లూరు,డిసెంబర్ 10,(నవభూమి)::**డీజీపీ ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావుని విజయవాడలోని ఏపీ పోలీస్ హెడ్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి కలిశారు.అనంతరం ఆర్టీసీ పలు సమస్యలపై చర్చించారు.



# మాడుగుల ఆర్టీసీ కాంప్లెక్స్‌కు బస్సులు రాకపోకలు సాగించాలి

## ఆర్టీసీ కాంప్లెక్స్‌కు పూర్వ వైభవం తీసుకురావాలి





**మాడుగుల డిసెంబర్ 10 నవభూమి** మాడుగుల గ్రామంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కు బస్సులు నడిపించాలి అని డిమాండ్ చేస్తూ మంగళవారం గ్రామం లో అన్ని పార్టీలకు చెందిన నాయకులు గ్రామ యువకులు రాజకీయ పార్టీలకు అతీతంగా ఏర్పడి ర్యాలీ నిర్వహించారు. ముందుగా మాడుగుల ప్రస్తుత బస్సు సెల్టర్ దగ్గర నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు అఖిల పక్షం గా ఏర్పడి ర్యాలీ నిర్వహించారు.మాడుగుల ఆర్టీసీ కాంప్లెక్స్ 7.5 ఎకరాల స్థలాన్ని ముందుగా బస్సులు నడిపేందుకు 40 అడుగుల వెడల్పాటి రోడ్డు నిర్మించాలని సూచించారు.ఆర్టీసీ కాంప్లెక్స్ కు బస్సులు రాకపోకలు సాగించేందుకు గ్రామ పంచాయతీ సహకారం తో రూట్ మ్యాప్ ను రూపొందించి నట్లు వారు తెలిపారు.దీనిపై వెంటనే అధికారులు స్పందించి మాడుగుల కు వచ్చే బస్సులను ఆర్టీసీ కాంప్లెక్స్ కు వెళ్ళే విధంగా ఏర్పాటు చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామం లోని అన్ని పార్టీ ల ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వెంపరాల గ్రామంలో రెవెన్యూ సదస్సు : ప్రత్యేక అధికారి భీమయ్య

**అద్దంకి, డిసెంబర్ 10 (నవభూమి)** అద్దంకి మండలం వెంపరాల గ్రామంలో మంగళవారం తాసిల్దార్ శ్రీ చరణ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి భీమయ్య పాల్గొని భూ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సదస్సులో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఆయన చెప్పారు. మొత్తం 25 అర్జీలు వచ్చాయని భీమయ్య తెలియజేశారు. భూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఆయన చెప్పారు. సమస్యలపై వచ్చిన అర్జీలను వెంటనే అధికారులకు బదలాయించడం జరుగుతుందని భీమయ్య తెలియజేశారు. కావున మండలంలో భూ సమస్యలు ఉన్న ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ రెవెన్యూ సదస్సులో సర్వేయర్ శ్రీలక్ష్మి, ఆర్ ఐ శంకర్రావు, ఎండోమెంట్ అధికారి శైలజనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## కిషోరి వికాసం పై శిక్షణ కార్యక్రమం: ఐసిడిఎస్ సూపర్వైజర్ గీతమ్మ





**పెద్దపంజాణి** మండలం ఎంపీడీవో ఆఫీస్ నందు ఒక్క రోజు కిషోరి వికాసం పై శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో బాలాజీ మరియు ఎంపీపీ రెడ్డప్ప ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఐసిడిఎస్ సూపర్వైజర్ గీతమ్మ మాట్లాడుతూ మండల స్థాయి వివిధ శాఖల సమన్వయంతో ఈ యొక్క ప్రోగ్రాం ని ఏర్పాటు చేయడం జరిగింది. మండల స్థాయి నుండి గ్రామీణ స్థాయి లో ప్రతి కుటుంబానికి చేరవేయడం దీని ముఖ్య ఉద్దేశం నిర్దేశం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన రండి ఆడబిడ్డకు రక్షణగా కదులుదామని నినాదంతో ఈ యొక్క కిషోరి వికాసం ప్రారంభించారు దీనిలో ప్రధాన ఉద్దేశాలు బాల్య వివాహాలు. అక్రమ రవాణా .వేధింపులు. రుతూ చక్రం. పౌష్టికాహార అవగాహన. జీవన నైపుణ్య అభివృద్ధి. గుడ్ టచ్ బాడ్ టచ్ మొదలగు అంశాలపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఇందులో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో బాలాజీ మరియు ఎంపీపీ రెడ్డప్ప పాల్గొన్నారు వీరితోపాటు పోలీస్ శాఖ. ఈఓఆర్డి .డీఆర్డీఏ .పాల్గొన్నారు వీధితో పాటు సహాయక సిబ్బంది. వెల్ఫేర్ అసిస్టెంట్ ఎమ్మెస్ కే .ఏ డబ్ల్యుటి. ఏఎన్ఎంఎస్ .అంగన్వాడి సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు ఇందులో పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంలో రేట్లు లిక్కర్ రేట్లు 99 పామాయిల్ రేట్లు170 రూపాయలు... చిర్ల

**రావులపాలెం (నవభూమి విలేఖరి):** రావులపాలెం వైఎస్ఆర్సీపీ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి గారు మాట్లాడుతూ ఇసుక, మట్టి, లిక్కర్ ఇవి కూటమికి మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతున్నాయని ఆయన అన్నారు.. అలాగే ఫ్రీ ఇసుక విషయంలో చంద్రబాబు నాయుడు చెప్పేవి అన్ని అబద్ధాలు అని ఆయన చెప్పేది ఒకటి ఇక్కడ జరిగేది ఒకటి అన్నారు. కొత్తపేట నియోజకవర్గం నుండి ఒక లారీ ఇసుక అమలాపురం వెళ్లాలంటే 25 వేల రూపాయలు అవుతుందని ఇదేనా మీరు ఇచ్చే ఫ్రీ ఇసుక కానీ ఎద్దేవా చేశారు.. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, మండల కన్వీనర్లు, మండల బూత్ మేనేజర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# అన్నం పెట్టే ఆ భూమికి ఏ సమస్యలు ఉండరాదు

- భూమి ఒక తల్లి లాంటిది, జీవితాంతం మనకు అన్నం పెట్టే ఆ భూమికి ఏ సమస్యలు ఉండరాదు
- రెవెన్యూశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్.పి సిసోడియ

**బాపట్ల-నవభూమి :** భూమి ఒక తల్లి లాంటిది, జీవితాంతం మనకు అన్నం పెట్టే ఆ భూమికి ఏ సమస్యలు ఉండరాదని రెవెన్యూ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్ పి సిసోడియ అన్నారు. పర్చూరు మండలం తన్నీరువారిపాలెంలో మంగళవారం నిర్వహించిన రెవిన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆ గ్రామానికి సంబంధించిన రెవెన్యూ దస్త్రాలు,అడంగల్లు, ఆర్ఎస్ఆర్లను ఆయన పరిశీలించారు. తొలుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల నిర్దేశించి పంపిన సందేశాన్ని స్థానిక రెవెన్యూ అధికారులు చదివి వినిపించారు. గ్రామకంతం భూమి వివరాలపై ఆరా తీశారు.రెవిన్యూ అధికారులు,గ్రామ ప్రజలతో ఆయన నేరుగా మాట్లాడారు.ఈ ప్రాంతంలో భూ సమస్యలు ఉన్నాయా అంటూ ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లాకు మారుమూల ప్రాంతంగా ఉన్న ఈ గ్రామంలో అధికారులు పర్యటించినప్పుడే సమస్యలు పూర్తిగా తగ్గిపోతాయని అధికారులకు సూచించారు.అడంగులు కావాలని అర్జీలు పెట్టుకున్న తన్నీరు అమ్మయ్య,అడ్డగడ్డ జాన్‌బాబు, టి.రంగారావు అడ్డగడ్డ శ్రీనివాసరావులకు వన్ బి అడంగులను తక్షణమే సిసోడియ చేతుల మీదుగా ఉచితంగా అందజేశారు.అనంతరం ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు.ప్రజల భూమికి శాశ్వత హక్కులు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్ పి సిసోడియ చెప్పారు. తప్పులు తడకలుగా ఉన్న రెవిన్యూ దస్త్రాలను సదస్సుల ద్వారా సరిచేస్తామన్నారు.అధికారులు క్షేత్ర పరిశీలనలు లేకపోవడంతో భూ ఆక్రమణలు,సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు.ఈ సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు.అన్ని జిల్లాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయని,ప్రజలు ముందుకు వచ్చి భూ సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.జూన్ నుంచి ఇప్పటివరకు రెవిన్యూ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా 80 వేల అర్జీలు నమోదయాయన్నారు. రెవిన్యూ, భూ సమస్యలపై అర్జీలు అత్యధికంగా వస్తున్నాయని గుర్తించిన ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు.గ్రామ సభల్లో వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించాలి,ఉచితంగా సేవలు, ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు.రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాల్లోకి వెళ్తే సమస్యలు పూర్తిగా తగ్గిపోతాయన్నారు.ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూములలో లబ్ధిదారులే ఉన్నారా,ఆక్రమణలకు గురైందా అనే విషయాలను గుర్తిస్తున్నామన్నారు.రీ సర్వేలో సమస్యలు వచ్చాయన్నారు.నిషేధిత భూముల జాబితాలోనివి,తొలగించిన వివరాలు తారుమారయ్యాయని,దీంతో సమస్యలు అధికమయ్యాయన్నారు.వాటన్నిటిని పరిష్కరించే దిశగా ముందుకు వెళు_న్నామన్నారు.పూర్వకాలంలో చేసిన సర్వేలు, 2017 సంవత్సరంలోనూ నిర్వహించిన రెవెన్యూ సదస్సులతో ప్రజల భూములకు హక్కులు





కల్పించినట్లు వివరించారు.ప్రస్తుతం పరిపాలన వ్యవస్థ బాగుందని,దీంతో సమస్యలన్నీ తీరిపోతాయని చెప్పారు.మారుమూల ప్రాంతమైన తన్నీరువారిపాలెం గ్రామంలోని సదస్సులో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందన్నారు.ఈ గ్రామంలో త్వరలోనే రీ సర్వే చేస్తామన్నారు.భూములకు సంబంధించిన కొత్త పాస్ పుస్తకాలు అవసరమైన వారికి అందచేస్తామన్నారు.రెవెన్యూ, భూ సమస్యల రహిత గ్రామంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.భూ వివాదాలు లేని గ్రామాలుగా రెవెన్యూ గ్రామాలను తీర్చి దిద్దుతున్నట్లు చెప్పారు.ఈనెల 6 నుంచి ప్రారంభమైన రెవిన్యూ సదస్సులు జనవరి 8వ తేదీ వరకు జిల్లాలోని 277 రెవెన్యూ గ్రామాలు,456 పంచాయితీలలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రస్తుతం 37 ప్రాంతాలలో సదస్సులు జరగ్గా 457 అర్జీలు నమోదయాయన్నారు.అందులో 390 రెవెన్యూకు సంబంధించిన అర్జీలు కాగా,మిగిలిన 67 అర్జీలు ఇతర శాఖలకు సంబంధించినవని వివరించారు.అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు సమన్వయంతో సదస్సులకు హాజరై సమస్యలు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రణాళిక బద్ధంగా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. జవాబుదారితనంతో యంత్రాంగం పనిచేస్తుందన్నారు. ప్రతి సదస్సులో గ్రామానికి సంబంధించిన మ్యాప్‌లు, రెవిన్యూ రికార్డులన్నీ అందుబాటులో ఉంచుతున్నామన్నారు. గడువులోగా సమస్యలన్నీ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.భూ కబ్జాలు,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినట్లు ప్రభుత్వం గుర్తించిందన్నారు.నిషేధిత భూముల జాబితాలోకి అవసరం లేని భూములను సైతం ఎక్కించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.అసైన్డ్ భూముల అన్యాక్రాంతం,వారసత్వ భూముల తగాదాలు,రీ సర్వేలో భూమికి హెచ్చు,తగ్గులు,ఆన్ లైన్ నమోదులో భూమి యజమానికి సంబంధం లేకుండా ఇతరుల పేర్లు ఉండడం వంటి సమస్యలు ప్రజలను ఎంతో ఇబ్బందులు పెట్టాయన్నారు. వీటన్నిటికీ ఇప్పుడు పరిష్కారం దొరుకుతుందన్నారు.ఈ ప్రభుత్వం ఏర్పడగానే భూ సమస్యలన్నీ పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని ప్రకటించిందన్నారు.తక్షణమే అమలు చేయడంతో కొన్నేళ్లుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులన్నీ శాశ్వతంగా పరిష్కారమవుతాయన్నారు.భూ కబ్జాలను అరికట్టడానికి రూపొందించిన చట్టం అమలులో ఉందన్నారు.రైతుల శ్రేయస్సు కొరకు రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా తెలిపారు.ఇనగల్లు రెవిన్యూ గ్రామ పరిధిలోని తన్నీరువారిపాలెంలో సదస్సు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఇక్కడ 167 కుటుంబాలు ఉన్నాయని,76 సర్వే నెంబర్లలో 685 మంది భూ యజమానులు ఉన్నట్లు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,కెఆర్ఆర్సి ఎస్.డి.సి. ఎస్ లవన్న,మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ,తహసిల్దార్ బ్రహ్మయ్య,సర్పంచ్ ఏ.వెంకట్రావు,అనుబంధ శాఖల జిల్లా అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.